విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

కమిషనర్ వికాస్ మర్మత్‌ని కలసిన ఏపి యన్‌జీఓస్ అసోసియేషన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వికాస్ మర్మత్ ని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏపి యన్ జీ ఓస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయుడు. వెంకటస్వామి ల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బందారుపల్లి. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు. రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈదూరు.కరుణమ్మ, దొమ్మరాజు.కృష్ణంరాజు, ఏ వీ కృష్ణ కుమార్, సంయుక్త కార్యదర్శి ఈదూరు. విజయకుమార్, కడెం. రాజేంద్రప్రసాద్ ,నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా. రామకృష్ణారెడ్డి, నగర కార్యదర్శి దేగల.మార్కండేయులు, నగర కోశాధికారి సురేష్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం రసాభాస

- మేయర్ పై దాడి,
- దర్గా మిట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ప్రజా సమస్యలు గాలికి, కార్పొరేటర్ల సొంత ఎజెండా

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం బూతు పురాణం, అరుపులు కేకలు, తో కొనసాగింది. నెల్లూరు నగరపాల సంస్థ సర్వసభ్య సమావేశం సోమవారం మేయర్ పొట్లూరి స్రవంతి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికి 11 డివిజన్ కార్పొరేటర్ గోత్రం అరుణ మాట్లాడుతూ గత సమావేశంలో తాము చేసిన సూచనకు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఉంచాలని గత సమావేశంలో తాము సూచించామని, తమ సూచనకు స్పందించిన మేరకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇంతలో మేయర్ కల్పించుకొని సీఎం చిత్రపటాన్ని అక్కడ ఎవరు ఏర్పాటు చేశారు అంటూ కమిషనరును ప్రశ్నించారు. ఈ ప్రశ్న అధికార పార్టీ కార్పొరేటర్లకు ఆగ్రహం తెప్పించింది. దీనిపై సిటీ ఎమ్మెల్యే , రూరల్ ఇన్చార్జి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అనుచరులుగా వ్యవహరిస్తున్న కార్పొరేటర్లు మూకుమలుగా విరుచుకుపడ్డారు. అసలు సమస్యలు చర్చించకుండా సీఎం చిత్రపటం పైనే రచ్చ కొనసాగింది. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలి వానగా మారింది. మేయర్ కార్పొరేటర్ లను ఎంత వారిస్తున్నా వినకుండా ఆమె పోడియం ను చుట్టుముట్టి నానా యాగీ చేశారు. దీంతో మేయర్ సభను వాయిదా వేసి దిగి వెళుతుండగా రూరల్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు ఆమెను అడ్డుకున్నారు. మీరు క్షమాపణ చెప్పి దిగి వెళ్లాలని ఆమెను వెళ్లకుండా నిర్బంధించారు. ఒక మహిళ కార్పొరేటర్ ఒక అడుగు ముందుకేసి మేయర్ పై దాడికి దిగారు. ఆ మహిళా కార్పొరేటర్ మేయర్ ను పెడ రెక్కలు విరిచి పట్టుకొని ఎక్కడికి నువ్వు వెళ్ళేది అంటూ.. పరుష పదజాలంతో దూషించారు. ఆమెకు మరో ఇద్దరు కార్పొరేటర్లు అసభ్యంగా దూషించారు. మేయర్ పోలీసుల సహకారంతో తన ఛాంబర్ లోకి వచ్చారు.

నేను ఎవరిని నొప్పించలేదు

సభ తిరిగి ప్రారంభమైన తర్వాత డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పెద్దమనిషి పాత్ర పోషించారు. సభలో సీనియర్ సభ్యుడిగా చెబుతున్న.. నాయుడు గారు మీరు నొప్పించలేదని సభకు క్షమాపణ చెప్పండి అంటూ విన్నవించారు. దీంతో మేయర్ స్పందిస్తూ తాను ఎవరిని నొప్పించలేదని, సీఎం ఫోటో ఎవరు పెట్టారు అని మాత్రం ప్రశ్నించానని, ఇందులో తాను ఎవరిని బాధ పెట్టాలని ఉద్దేశంతో మాట్లాడలేదని చెప్పారు. వివాదం సద్దుమణిగింది.

ఆ ముగ్గురిపై ఫిర్యాదు

గిరిజన మహిళ అయిన మేయర్ పొట్లూరి స్రవంతి పై దాడికి దిగిన కార్పొరేటర్ల పై మేయర్ దుర్గామిట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు తీసుకొని రసీదు ఇవ్వకపోవడంతో మేయర్ ఆమె వర్గం కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై దర్గా మిట్ట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎట్టకేలకు పోలీసులు దిగివచ్చి మేయర్ ఫిర్యాదుకు రశీదు అందజేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

రానున్న ప్రభుత్వం జగన్ దే : మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రస్తుత ప్రభుత్వం, రానున్న ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనిని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని ముసునూరి వారి పాలెం, పైనాపురం పంచాయతీ దళితవాడాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల రాష్ట్రంలోని అధిక సంఖ్యలో ప్రజలకు లబ్ధి చేకూర్తోందని ఆయన తెలిపారు. జాతీయస్థాయి మీడియా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో సర్వేలు నిర్వహించి రానున్న ప్రభుత్వం కూడా జగన్ మోహన్ రెడ్డి దేనిని చెప్పడం జరిగిందన్నారు. అలాగే ముసునూరు వారి పాలెం, పైనాపురం పంచాయతీలలో కోట రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు అలాగే మత్స్య కార్యతర ప్యాకేజీ మత్స్య కార్యతర ప్యాకేజీ ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం చెక్కుల రూపంలో కూడా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, మండల వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, ముసునూరు వారి పాలెం సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి, మండల స్థాయి నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, మండల గృహ సారుదుల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, యువ నాయకులు మును కూరు సుధీర్ రెడ్డి, పైనాపురం సర్పంచ్ విజయకుమార్, ఎంపీటీసీ సభ్యులు శివ, స్థానిక నాయకులు రఘు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రచార రథం స్వాధీనం

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖ ర్ రెడ్డి ప్రచార రథాన్ని నెల్లూరుకు చెందిన సయ్యద్ షాబుద్దీన్ వాహన యజమాని సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ప్రచార రథం వస్వాధీనం సందర్భంగా మేకపాటి వర్గీయులకు వాహనదారునికి స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకోవడంతో స్థానిక సీఐ గిరిబాబు ఎస్సై ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకుని పత్రాలు పరిశీలించి నెల్లూరుకు చెందిన షాబుద్దీన్ పేరు మీదనే వాహనం ఉండటంతో అతనికి అప్పచెప్పారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పనులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం నాయ కులు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం డిఈ నాగేంద్రబాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో ఉండే పెద్దపవని బస్టాండ్ ప్రధానమైందని, మధ్యలో రైల్వే లైన్ ఉన్నందున తరుచుగా గేట్ వేయడం వలన పట్టణ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, దూర ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే వేల మంది ప్రజలు రోజూ పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రభుత్వం 2009వ సంవత్సరం లో సుమారు రూ.43 కోట్లు అంచనాతో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నిర్మాణ పనులు జరగలేదన్నారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినప్పుడల్లా శిలా ఫలకాలు మారుతున్నాయి తప్ప, బ్రిడ్జి పనులు పూర్తి కాలేదన్నారు. సంవత్సరాల తరబడి ప్రజలు ఇబ్బంది పడుతుటే అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఇబ్బందులను పట్టించుకోక పోవడం చాలా అన్యాయమన్నారు. రోజూ పట్టణ అభివృద్ధి గురించి మాట్లాడే అధికార పార్టీ నాయకులు బ్రిడ్జి నిర్మాణ పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేప్పట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదనరావు, పి.తిరుపాలు, పి.సుబ్రహ్మణ్యం, సీఐటీయూ నాయకులు వై.కృష్ణ మోహన్, కె.జాన్, డివైఎఫ్ఐ నాయకులు పెంచలనరసింహ, పి.కోటేశ్వరరావు, సత్య, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థలాలిచ్చి పేదలను ఆదుకోవాలని నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తిం చారు. ఈ మేరకు కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో సోమవారం జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. రూరల్ మండలం కల్లూరు పల్లి పరిధిలో సర్వేనెంబర్ 8లో సుమారు 77 ఎకరాల 46 సెంట్లు ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉందని తెలిపారు. గతంలో ప్రభుత్వం నుంచి ఇల్లు, ఇళ్ల స్థలాలు గాని పొందని నిరుపేద ప్రజలకు ఆ భూమిని, ఇళ్ల స్థలాలుగా ఏర్పాటు చేసి పేదలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కడారుపల్లి, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య కాలనీ, హౌసింగ్ బోర్డ్, తదితర ప్రాంతాలలో పేద ప్రజలు అద్దె ఇళ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆ ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ ను కొందరు తరలిస్తున్నారని, దాంతో ఆ ప్రాంతంలో గోతులు ఏర్పడ్డాయని తెలిపారు. ఆ గోతుల్లో నీళ్లు నిలబడి ఉండడంతో అయా ప్రాంతాల పిల్లలు సరదాగా ఈత కోసం దిగుతూ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పలు అసాంఘిక కార్యక్రమాలు కొందరు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. ఈ సంఘటనపై తాను రూరల్ నియోజక వర్గ నాయకులు, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. దాంతో ఆయన స్పందిస్తూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తారని తెలిపారన్నారు. అయినప్పటికీ ఫలితం శూన్యంగానే ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమి ప్రాంతంలో జరిగే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆ భూమిని నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలగా ఏర్పాటు చేసి ప్రభుత్వం అందజేయాలని కోరారు.

షాది మంజిల్ ను లీజు టెండరు ఆమోదంకు వ్యతిరేకంగా ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో జండా వీధి కోటమిట్ట లో పేద ముస్లిం మైనారిటీల కోసం నూతనంగా నిర్మించిన షాది మంజిల్ ను లీజు టెండరును 24 తేదీన జరగ బోయే మునిసిపల్ కార్పొరేషన్ ఆమోదాన్ని వ్యతిరేకిసస్తూ జేఏసీ ఆధ్వర్యంలో నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పేద ముస్లింలకు షాది మంజిల్ అందుబాటులో రాకుండా చేస్తున్న కుట్రను అడ్డుకు న్నారు. ఒక వేళ ఆమోదం పొందితే పేద ముస్లిం లు షాది మంజిల్ కోసం లక్ష రూపాయలు కట్ట వలసే పరిస్థితి చూదాల్సి వస్తుంది. గత ప్రభుత్వ హాయం లో నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నా 43వ డివిజన్ లో జండా వీధి కోటమిట్ట ప్రాంతంలో ఉన్నా పాత షాది మంజీల్ ఉన్నది ప్రస్తుతం జరుగుతున్నా పెళ్లిళ్ల కుఅ షాది మంజిల్ సరిపోనందున అప్పటి ప్రభుత్వం పాత షాది మంజీల్ ను తొలగించి ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నూతన షాది మంజుల్ నిర్మించాలని గత ప్రభుత్వ హాయాంలో పనులు ప్రారంభించడం జరిగిందని, గొప్ప వాళ్ళ పెళ్లిళ్లకు ఏమాత్రం తగ్గకుండా పేదలు పెళ్లి చేసుకోవాలని ఒక మంచి ఆలోచనతో ఈ షాదీ మంజల్ నిర్మించడం జరిగింది. దాదాపు గత ప్రభుత్వ హయాంలో ఇంచుమించు70 శాతం పనులు పూర్తి చేయడం జరిగినదికానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం ఫినిషింగ్ వర్క్ చేయడం కోసం నాలుగు సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుతం ఈ షాది మంజిల్ ప్రారంభ దశలో ఉండగా ఈ షాదీ మంజిల్ బుకింగ్ నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో కాకుండా గుత్తేదారుల చేతులకు వెళ్లేందుకు పేద ముస్లిం మైనారిటీలకు అందుబాటులో రాకుండా నెల్లూరు నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం లో అజెండగా తయారుచేసి ఈ రోజు ఆమోదం కొరకు పెట్టడం జరిగింది. ఇందుకు జేఏసీ ఆధ్వర్యంలో ముస్లిం సంఘాలు ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ అన్ని పార్టీలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ అజెండాను రద్దుచేసి ఈ షాదీ మంజూల్ బుకింగ్ పూర్తిగా నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఆన్లైన్ విధానంలో జరిగితే తప్ప పేదలకు న్యాయం జరగదు అనేది మా వాదన.కావున నెల్లూరు జిల్లా కలెక్టర్ నెల్లూరు నగర కార్పొరేషన్ కి స్పెషల్ ఆఫీసర్ కాబట్టి తమరు ఈ యొక్క విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ షాదీ మంజీల్ ను గుత్తేదారుల బారి నుంచి కాపాడి సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో తీసుకోరావాలి అలాగే ఆన్లైన్ విధానంలో ఈ షాదీ మంజీల్ బుకింగ్ జరగాలని కోరుతూ. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 48వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ తహసిన్ ఇంతియాజ్ తన డివిజన్ సమస్యలతో పాటు ప్రత్యేకించి అజెండాలోని తొమ్మిదవ అంశంపై ప్రసంగించిన తీరు నగరపాలక సంస్థ సభ్యులతో పాటు నగర ప్రజల మన్ననలు ఎంతగానో పొందాయి. అజెండాలోని తొమ్మిదవ అంశమైన కోటమిట్ట షాదీ మంజిల్ ప్రైవేటీకరణ సమస్య పై ఆమె ప్రసంగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అదే విధంగా కో ఆప్షన్ సభ్యురాలు వహీదా షాదీ మంజిల్ టెండరును వ్యతి రేకించారు. నగర మేయర్ స్రవంతి కూడా షాది మన్జిల్ మీదా ముస్లిం పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ముస్లిం మత పెద్దలతో సమీక్షించి ముస్లిం సోదరులను ఏకం చేసి అందరూ చందాలు వేసుకొని దానిని పర్యవేక్షించేలా సహకరి స్తామని. అందుకు ముందుగా తన వంతుగా లక్ష రూపాయలు అందిస్తానని ప్రకటించారు. దీంతో ఇతర సభ్యులందరూ ఆమె ప్రసంగంపై ఎంతో ఆకర్షితులయ్యారు. ఒక మహిళా కార్పొరేటర్ గా తన డివిజన్ సమస్యలతో పాటు ముస్లిం మైనార్టీల సమస్యలపై గళం విప్పడం తమకే ఎంతో సంతోషంగా ఉందని సాటి ముస్లిం ప్రజానీకం హర్షం వ్యక్తం చేసింది., ముస్లిం మైనారిటీ నాయకులూ

మెగా డీఎస్సీ విడుదల చేయాలి

విశాలాంధ్ర - కావలి : మెగా డీఎస్సీ విడుదల చేయాలని కోరుతూ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్ పిలుపు మేరకు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ విడుదల చేయాలని కావలి ఆర్డీవో వి. కే.శీనానాయక్కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం మొదటి నెలలో జాబ్ క్యాలెండర్ ఏదైతే విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులకు హామీలు ఇచ్చి, ఈ రోజున అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కనీస ఉద్యోగా లను కూడా విడుదల చేయకపోవడం చాలా హేయమైన చర్య అన్నారు. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అతిపెద్ద జాబ్ క్యాలెండర్ ని రిలీజ్ చేసి యువకులకు మంచి అవకా శాలు కల్పించాలని ఆర్డీవో ను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి విష్ణుతేజ, యువ మోర్చా కార్యవర్గ సభ్యులు కుట్టుబోయిన మాధవరావు, యువమోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ వద్దే శ్రీనాథ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మురళి నాయుడు, మామిడి వెంకటేశ్వర్లు, వాయుగుండ్ల సుధీర్, మంద కిరణ్, రాకేష్, తిరుపతి స్వామి, విజయ్, సవీంద్ర జయ కుమార్, ఉదయ లక్ష్మి, స్వప్న, బీజేవైఎం నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి

-జాయింట్ కలెక్టర్ కు బిజెవైఎం నాయకుల వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని, భారతీయ జనతా యువ మోర్చా నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షు లు గుత్తా అశోక్ నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగులు పెరిగి పోతున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తం గా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం, ప్రభుత్వం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందా అని నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. నిరు ద్యోగులకు ఉపాధి కల్పించేలా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా గత ఎన్నికల్లో డీఎస్సీ అభ్యర్థులకు పలు వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. అందులో భాగంగా ప్రతి ఏడాది డీఎస్సీ ఇస్తానని ఆయన వాగ్దానం చేశారని తెలిపారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఆ వాగ్దానాలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు ప్రతి 10 మంది దివ్యాంగుల కోసం, 6 నుండి 8వ తరగతి వరకు 15 మందికి ఒక ప్రత్యేక టీచర్లను నియమించాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాల నుండి, తిరిగి యధావిధిగా 58 సంవత్సరాలకు క్షణమే తగ్గించాలా చర్యలు తీసుకోవాలని కోరారు. బిజెవైఎమ్ నాయకులు సాంబశివ, సాయికృష్ణ, హర్ష, హర్షిత్ తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

ప్రజల్ని మోసం చేయడంలో జగన్ దిట్ట

- ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-లింగసముద్రం : మాయ మాటలు చెప్పి ప్రజల్ని నిలువునా మోసం చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరితేరారని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావులి విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని లింగసముద్రం పంచాయతీలోని బలిజపాలెం లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరావు, ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా పెంచిన పన్నులు, చార్జీలు, ధరల గురించి ప్రస్తావించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ అలివిగాని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడని అన్నారు. కేవలం అప్పులు తెచ్చి సంక్షేమ పథకాల అమలు చేస్తే అభివృద్ధి జరిగినట్లా అని ప్రశ్నించారు. పంచాయతీలకు మంజూరు చేసిన నిధులన్నీ ప్రభుత్వం లాగేసుకుంటుందని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా పంచాయతీలో నిధులు లేవన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు దరిద్రంగా ఉన్నాయని, ప్రజలు సమస్యలతో అల్లాడుతున్నా వైసిపి నేతలకు పట్టడం లేదని విమర్శించారు. మండలంలో ఇసుక, గ్రావెల్ ను వైసీపీ నేతలు దోచుకు తింటున్నారని, సామాన్యులకు ఇసుక అందక ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. అలాగే రెవిన్యూ వ్యవస్థలో భారీగా అవినీతి జరుగుతోందని, సామాన్యులను వైసీపీ నేతలు కక్షగట్టి వేధిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మండలంలో భారీ ఎత్తున సిసి రోడ్లు నిర్మించామని గుర్తు చేశారు. మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగాలంటే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందే అన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నాగేశ్వరరావు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కందుకూర్ నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, నారిబోయిన నారాయణ, అడపా నరసయ్య, బింకం శేషయ్య, ఉమ్మడిశెట్టి రాధాకృష్ణయ్య, మైలా రామ కేశవులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాయబ్ రసూల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసలయ్య, మండల తెలుగురైతు అధ్యక్షులు రామారావు , బొచ్చు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

షాదీ మంజిల్ ప్రైవేటీకరణ వద్దు

- 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరం నిర్మించిన షాదీ మంజిల్ ను ప్రైవేటీకరించేందుకు టెండర్లు పిలవడం తగదని 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం గురువారం మేయర్ స్రవంతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్ అజెండాలో తొమ్మిదో అంశం అయిన షాది మంజిల్ ప్రైవేటీకరణ టెండర్ల అంశంపై మాట్లాడారు. పేద ముస్లింలు వివాహాలు జరిపించుకునేందుకు నిర్మించిన షాదిమంజిల్ ను ప్రైవేటు వ్యక్తులకు ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తులకు ఎండల ద్వారా కట్టబెడితే పేద ముస్లింలు అక్కడ వివాహాలు జరిపించుకోవాలంటే లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. షాదీమంజిల్ ప్రైవేటీకరణ సమస్య 54 డివిజన్లలో నివసిస్తున్న పేద ముస్లింల అందరిది అని అన్నారు.

లక్ష రూపాయలు విరాళం

కోటమిట్ట షాది మంజిల్ లో హైరర్స్, లైటింగ్ వంటి కనీస సదుపాయాల కల్పనకు 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్ తన వంతుగా లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. పాము చందాలు పోగుచేసుకొని ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని హైరర్స్, లైటింగ్ ఖర్చులు భరాయిస్తామని ఇందుకోసం షాదీ మంజిల్ ప్రైవేటీకరణ వద్దు అని కోరారు. ఈ మేరకు మేయర్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. పేద ముస్లింల కోసం 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్ చేసిన కృషి, టెండర్లు వద్దు అంటూ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

షాది మంజిల్ ప్రైవేటీకరణపై టిడిపి మైనారిటీ నేతల ఆగ్రహం

- ముస్లిం మత పెద్దలతో కలిసి మేయర్ ఛాంబర్ ముట్టడి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరం కోటమిట్టలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించి ఈ ప్రభుత్వ హయాంలో పూర్తిచేసిన షాదీ మంజిల్ ను ప్రైవేటీకరించేందుకు టెండర్లు పిలవడంపై తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం నేతలు, ముస్లిం మత పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సోమవారం మేయర్ పొట్లూరు స్రవంతి అధ్యక్షతన జరిగింది. షాది మంజిల్ ప్రైవేటీకరణకు టెండర్లు పిలుస్తున్నారని విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్, ముస్లిం మత పెద్దలు జేఏసీ నాయకులు ముఫ్తీ ఇలియాస్, కరీం మౌలానా, అబూబకర్ తదితరులు మైనారిటీ యువతతో కలిసి నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. కార్పొరేషన్ అధికారుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం మేయర్ ఛాంబర్ ను ముట్టడించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి మత పెద్దలు, జేఏసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత జాఫర్ షరీఫ్ ను అక్కడ నుంచి బలవంతంగా తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు ముస్లిం మత పెద్దలకు మధ్య వాగ్వి వారం జరిగింది. అనంతరం మేయర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా షాది మంజిల్ ప్రైవేటీకరణ అంశంపై 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్ సర్వసభ్య సమావేశంలో తన వాణి బలంగా వినిపించారు. షాదీ మంజిల్ ప్రైవేటీకరణను మైనారిటీలు పార్టీలకతీతంగా ఏకమై అడ్డుకోవడం విశేషం.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర- కొండాపురం: మండలంప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణంలోని పంచాయ తీ లలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సోమవారం నిర్వహిం చారు. ఎంపీపీ గొడ్డు అనూరాధ మాట్లాడు తూ గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం చేసిందని తెలిపారు. ఏప్రిల్ 24 1993లో 73వ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ రోజున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటామన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కావలసిన అవసరం ఉందని అన్నారు. తద్వారా పంచాయతి రాజ్ వ్యవస్థ ప్రజలకు మరింత సేవలు అందించేందుకు అవకాశం కలిగిందన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడం సం తోష దా య కమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య , చెన్నకేశవులు, సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శి పా ల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలం లోని 21పంచాయతీ లలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సోమ వారం నిర్వహించారు. ఈ సమావేశం స్థానిక సర్పంచ్ ల అధ్యక్షతన జరిగింది. బడేవారి పాలెం సచివాలయంనిర్వహించిన సమావేశానికి జెడ్పిటీసీ ఇంటూరి భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటీసీ ఇంటూరి భారతి, సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం చేసిందని వారు తెలిపారు. ఏప్రిల్ 24 1993లో 73వ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ రోజున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటా మన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కావలసిన అవసరం ఉందని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూర దృష్టితో సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి సేవలను గ్రామాల ముంగిటికీ తీసుకుపోయారన్నారు. తద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రజలకు మరింత సేవలు అందించేందుకు అవకాశం కలిగింద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇరు పని సతీష్, దేగా వెంకటేశ్వర్లు, యాళ్ల సుబ్బరాజ్యం, చెన్నెబోయిన ఓబులు కొండయ్య, వింజం వెంకటేశ్వర్లు, అనుమోలు అమరేశ్వరి, మన్నం వెంగమ్మ, దుగ్గిరాల రాఘవులు, కొల్లూరి లక్ష్మమ్మ, దార్ల కోటేశ్వరమ్మ, పర్రె కనకరత్నం, నత్తా వరమ్మ, దువ్వూరి కృపమ్మ, గడ్డం భవాని ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంగిలి గ్రామంకు మహిళా సంరక్షణ అవార్డు

విశాలాంధ్ర-రాపూరు: పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా ఎన్నికైన పంచాయతీల అవా ర్డులలో జిల్లా స్థాయిలో మహి ళా సంరక్షణ(లింగం సమాన త్వంలో)రాపూరు మండలంపం గిలి పంచా యతీకి అవార్డు వచ్చింది. జిల్లా పంచాయతీ అధికారి , జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ చేతుల మీదు గా జిల్లా స్థాయి పురస్కారం (లింగ సమానత్వంతో మరిం తగా గ్రామాభివృద్ధి థీమ్) అందు కున్న పంగిలి గ్రామ పంచాయి తీ సర్పంచ్ లక్ష్మీదేవ మ్మ, పంచాయితీ కార్యదర్శి కుమార్ స్వామికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా పంగిలి గ్రామంలో ఎంపీటీసీ రమణమ్మ,వైస్ ప్రెసిడెంట్ భా స్కర్, వార్డు మెంబర్ నాగమ్మ, గ్రామ ప్రజలు అందరు పాలు పంచు కున్నారు.

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలోని శ్రీ శక్తి భవనం లో పంచాయతీరాజ్ దినోత్సవం సోమవా రం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లా డుతూ గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం చేసిందని ఆయన తెలిపారు. ఏప్రిల్ 24 1993లో 73వ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ రోజున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటామన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కావలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూర దృష్టితో సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి సేవలను గ్రామాల ముంగిటికీ తీసుకుపో యారన్నారు. తద్వారా పంచాయతి రాజ్ వ్యవస్థ ప్రజలకు మరింత సేవలు అందించేందుకు అవకాశం కలిగిందన్నారు. జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడం సంతోష దాయక మన్నారు. జిల్లాస్థాయిలో స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెంగళరావు నగర్ పంచాయతీకి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సిహెచ్ రేణుక , ఈవోపీఆర్డి మల్లికార్జున్ సీనియర్ అసిస్టెంట్ పి సీతారామాంజనేయులు, సర్పంచులు , ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

నాగసముద్రం పంచాయతికి క్లిన్ అండ్ గ్రీన్ అవార్డు

విశాలాంధ్ర - నెల్లూరు: జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవం సందర్భంగా నెల్లూ రు లో జడ్పీ సమావేశ మంది రంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పలు పంచాయతీలకు ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు.ఆ పురస్క రాలలో కలిగిరి మండలంలోని నాగసముద్రం గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు దక్కింది. ఈ అవార్డు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈఓ, డీపీవో చిరంజీవిలు చేతుల మీదగా పంచాయతి సర్పంచ్ డి. శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మరియు పంచాయతి కార్యదర్శి వెలుగోటి మధుకు అవార్డు అందించి సన్మానం చేశారు. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ అవార్డు ఎంపిక కు కారణమైనా పంచాయతి ప్రజలకు, ప్రజా ప్రతి నిధులకు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులకు, ఉప సర్పంచ్, వాలంటీర్లు, హరితరాయ బారుల సమిష్టి కృషితో ఈ అవార్డు దక్కిం దని ఆయన తెలిపారు.

25న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నెల్లూరుకు రాక

విశాలాంధ్ర - నెల్లూరు: కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జికిషన్ రెడ్డి 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు తడ నుండి బయలుదేరి 5 గంటల 30 నిమిషాలకు వెంకటాచలంలోని అక్షర విద్యాలయం చేరుకుంటారు. అనంతరం స్వర్ణభారత ట్రస్ట్ ను సందర్శిస్తారు. అక్షర విద్యాలయం వార్షికోత్సవంలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు అక్షర విద్యాలయం నుండి బయలుదేరి చెన్నై వెళతారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-మర్రిపాడు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర , జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మర్రిపాడు మండ లానికి చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాధవి, ప్రమీల, మనోరమ, దావూద్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-మర్రిపాడు: పాఠశాలల్లో సామాజిక తనిఖీ పై మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మర్రిపాడు ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి మాలకొండ రావు ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణలో డివిజనల్ రిసోర్స్ పర్సన్ షేక్ ఇస్మాయిల్ పాఠశాలల్లో సామాజిక తనిఖీ ఉద్దేశాన్ని, ఆవశ్యకతను, విధివిధానాలను సమగ్రం గా తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్‌పీ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇది ఆర్థికపరమైన ఆడిట్ కాదనీ, పాఠశాల పనితీరుకు సంబంధించిన ఆడిట్ మాత్రమేనని, పాఠశాల ల పనితీరు మూల్యాంకనాన్ని తల్లిదండ్రుల కమిటీ సమక్షంలో 'స్కూల్ ఫెర్ఫామెన్స్ ఎవాల్యుయేషన్ టూల్' అనే యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్జీ రాజేంద్ర కుమార్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

బూదవాడ పంచాయతీకి ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-మర్రిపాడు: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మర్రిపాడు మండలం లోని "బూదవా డ పంచాయతీ" కి నెల్లూరు జిల్లా స్థాయి లో స్వయం సమృద్ధి ఉన్న మౌలిక సదుపాయాలు గల పంచాయతీగా బూదవాడ పంచాయతీ కి అవార్డు వచ్చింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ చేతుల మీదుగా బూదవాడ సర్పంచ్ మంచాల హరిబాబు, పంచాయతీ కార్యదర్శి లెనిన్ ఈ అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, వైసీపీ సోషల్ మీడియా మెంబర్ ఓంకారం శివ సాయికుమార్ రాజు, వార్డ్ మెంబర్ లు దేవసాని మాధవ్ రెడ్డి, ఏసుతోక వెంకటయ్య, చింతగుంట రామ కృష్ణారెడ్డి, రామయ్య, వేంకటేష్ పాల్గొన్నారు.

పొలంరెడ్డి దినేష్ రెడ్డి సంగతి తేలుస్తా..

డిసియంయస్ ఛైర్మన్ వీరి చలపతిరావు

విశాలాంధ్ర-నెల్లూరు: దళిత నాయకుడుని "నన్ను నానా దుర్భాషలాడుతావా; నీ సంగతి తేలుస్తా..!' అని పొలం రెడ్డి దినేష్ రెడ్డిని డిసియంయస్ ఛైర్మన్ వీరి చలపతి రావు హెచ్చరించారు. మండల పరిధిలోని నార్త్ రాజుపాలెం కూడలిలో వైసిపి నాయకుల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చలపతి రావు మాట్లాడుతూ టిడిపి వాళ్ళు ఆటోల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుంటే తమ కార్యకర్తలు సర్పంచ్ భర్తను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. పొలం రెడ్డి దినేష్ రెడ్డికి నిద్రలేస్తే యంఎల్ఏ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని విమర్శించడం పరిపాటిగా మారిందని నీ వయసు ఎంత దినేష్ రెడ్డి మా నాయకుడు ప్రసన్నకుమార్ రెడ్డి వయసు ఎంత? హద్దులు మీరి మాట్లాడటం సరికాదని తగిన మూల్యం చెల్లించుకుంటావని ఆయన హెచ్చరించారు. పెన్నా డెల్టా ఆయకట్టు దారుల మాజీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దినేష్ రెడ్డి నారా లోకేష్‌కి డబ్బులు ఇచ్చి కోవూరు ఇంచార్జ్ పదవిని తెచ్చుకున్నావని రాజకీయాలలో హుందాతనం ఉండాలని వీరి చలపతి రావు దళిత నాయకుడుని విమర్శించడం మంచి పద్ధతి కాదని ఆయన హితువు పలికారు. నల్లప రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వయసు ఎంత? నీ వయసు ఎంత? దినేష్ రెడ్డి మీ తండ్రి పొలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి నిజాయతి పరుడు ఏమి కాదని రెచ్చగొట్టే పనులు మానుకోవాలని త్వరలో నీకు గుణపాఠం చెప్పేరోజులు ముందు ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, సర్పంచ్ బచ్చు సునీత, రమేష్, బచ్చు శ్రీనివాసులు తదితరులు ప్రసంగించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

దాడి చేసినా పట్టించుకోని పోలీస్ యంత్రాంగం: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గిరిజన మహిళా మేయర్ పొట్లూరి స్రవంతి పై జరిగిన దాడికి నిరసన గా నెల్లూరు కార్పొరే షన్ కార్యాల యం దగ్గర నుంచి నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు లకు ఫిర్యాదు అందించారు. నగర మేయరు అధ్యక్షతన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా తనపై అనుచితంగా ప్రవర్తించి దాడి చేసేందుకు ప్రయత్నించారని ముగ్గురు కార్పొరేటర్ల పై మేయర్ పొట్లూరి స్రవంతి ఫిర్యాదు చేశారు. గిరిజన మహిళా మేయర్ పొట్లూరి స్రవంతి పై జరిగిన దాడికి నిరసనగా నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం దగ్గర నుంచి నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆమె ఫిర్యాదు చేశారు. నెల్లూ రు నగర ప్రథమ పౌరురాలిగా గిరిజన మహిళ అయిన తనకు భారత రాజ్యాంగం ప్రకారం మేయర్ గా ఎన్నికయ్యేందుకు అవకాశం కల్పించిందని కానీ కొంతమంది కక్ష సాధింపు చర్యతో తన పట్ల అనుచితంగా ప్రవర్తించి దాడి చేసేందుకు ప్రయత్నించారని మేయర్ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నగర మేయర్ తనను అవమానించిన అధికార పార్టీ కార్పొరేటర్ల పై ఫిర్యాదు చేసినా ఇచ్చిన ఫిర్యాదుకు రసీదు ఇవ్వకపోవడంతో నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లోనే నగర మేయర్ స్రవంతి, ఇతర కార్పొరేటర్లు, సీఐ స్టేషన్ కు వచ్చే వరకు ఇక్కడే ఉంటామని రసీదు ఇచ్చేవరకు ఇకనుంచి వెళ్లేది లేదని నగర మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు.

మేయర్ పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్

రేపు నెల్లూరు నగరంలో ఆందోళనకు సన్నాహం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమయంలో గిరిజన మహిళ మేయర్ అని చూడకుండా దురుసుగా తోసివేసి దాడి చేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు కార్పొరేటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, యానాదుల ప్రజా ప్రతినిధుల పట్ల అధికార పార్టీ చెందిన ముగ్గురు కార్పొరేటర్లు దురుసుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు వెంటనే నమోదు చేయాలన్నారు. గిరిజన మహిళా మేయర్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నెల్లూరు నగరంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీలకు అవార్డులు

విశాలాంధ్ర-రాపూరు: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా రాపూరు మండలంలోని 21 పంచాయ తీలలోని వివిధ గ్రామ పంచాయతీ అవా ర్డులు మండల స్థాయి లో ఎన్నికైన గ్రామ పంచాయతీలకు రాపూరు మండల కార్యాలయ సమావేశ హాలులో మండల అభివృద్ధి అధికారి వీర్రాజు అధ్యక్షతన ఉత్తమ పంచాయతీలుగా ఎన్నికైన పంచా యతీలకు ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ శుభాషి ణి అవార్డులు అందించారు. జిల్లా స్థాయిలో మహిళా సంరక్షణ(లింగ సమానత్వంలో) రాపూరు మండలం లోని పంగిలి గ్రామ పంచాయతీ కి అవార్డు దక్కింది. మండల అవార్డులు 9 పంచాయతీలు, ఆరోగ్య వంత మైన గ్రామం-రాపూ రు మేజర్ పంచాయతీ, నీటి సమృద్ధి గ్రామం-గోనుపల్లి గ్రామపంచాయతీ, పరిశుభ్రమైన హరితా గ్రామం - ఆకలి వలస గ్రామ పంచాయతీ సుపరిపాలన కలిగిన గ్రామం-సంక్రాతి పల్లి పంచాయతీ, పేదరిక నిర్మూలన గ్రామం-సిద్ధవరం పంచాయతీ, పిల్లల సంరక్షణ (బాలహిత) గ్రామం-గుండవోలు పంచాయతీ, సామాజిక సురక్షితమైన గ్రామం- ఏపూరు పంచా యతీ, స్వయం సమృద్ధి కలిగిన గ్రామం- రాపూరు మేజర్ పంచా యతీ, మహిళా సంరక్షణ(హక్కుల) గ్రామం-సంక్రాంతి పల్లిపంచాయతీల సర్పంచ్ లకు, అయాగ్రా మాల ఎంపిటిసిలు, కార్యదర్శులకు, తహశీల్దారు సుభాషిణి, ఎంపిడిఓ వీర్రాజు, పరిపాలన అధికారి సి.హెచ్ శివభాస్కర్ ఆధ్వర్యం లో గ్రామ సర్పంచులకు, ఎంపిటిసి లకు గ్రామ పంచాయతీ అవార్డు అందించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన: జేసీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన ప్రజల సమస్యలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ పిరెడ్డి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మతో కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. పేద ప్రజ లు ఎంతో దూరం నుండి తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వస్తారని, అధికారులు మానవతా దృక్పథంతో సత్వరమే స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. సమస్యలు పునరావృతం కాకుండా, అధికారు లు చూపే పరిష్కారం నిర్దిష్టంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి, డిఎం హెచ్ ఓ పెంచలయ్య, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ రవీంద్ర పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాలి

తహశీల్దారుకు ఈద్గా ,చైర్మన్, షాదిమంజిల్ చైర్మన్ వినతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని ఈద్గా (ముస్లింలప్రార్థనా మందిరం)నూర్షావలి దర్గా వక్ఫ్ బోర్డుకు సంబధించిన దర్గా ప్రాంగణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షేక్ ఖాజా హుస్సేన్ అనే వ్యక్తి కొట్టు నిర్మాణం కోసం దర్గా ముఖద్వారం ముందు గ్రావెల్ తోలి వున్నారని. ఈ విషయమై చెర్మన్ పఠాన్ బా బు (కోకిల) వైస్ చెర్మన్ ఖాజా వలి అడగగా ఎలాంటి స్పందన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ని తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ బాబు మాట్లాడుతూ నూర్షవలి దర్గా పరి రక్షణా కూడా ఈద్గా కమిటీయే అధికారికంగా నిర్వహిస్తుందని సదరు విషయాన్ని తాము జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పె క్టర్ అహమ ద్ బాషాకు తెలుపగా వారు రా పూరు పోలీస్ స్టేషన్లో, ఎంఆర్ఓ కి ఫిర్యాదు చేయాలని తెలిపారని, సదరు విషయాన్ని వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులను పరీక్షించుటకు తోడ్పడాలని, ఈ విషయమై రాపూరు పోలీస్టేషనలో ఫిర్యాదు చేశారు. మీరు కూడా విచారణచేసి షేక్ ఖాజా హుస్సేన్ పై కేసు నమోదు చేయాలని కమిటీ సభ్యులతో కలిసి సోమవారం తహశీల్దార్ సుభాషిణికి వినతి పత్రం అందజేశామని ఈద్గా కమిటీ చైర్మన్ పఠాన్ బాబు, షాదీమం జిల్ చైర్మన్ గౌస్ ఫీర్ తెలిపారు.

దివ్యాంగులకు చేయూతనివ్వాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: దివ్యాంగులకు చేయూత నిచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా సహిత విద్య సమన్వయకర్త ధనలక్ష్మి తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వాల తోపాటు సమాజం లో ఉన్న ప్రతి ఒక్కరు దివ్యాంగులకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ దివ్యాంగులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్య ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్గిల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ దివ్యాంగ విద్యార్థులకు బ్యాగులు, టీచింగ్ మెటీరియల్, ఫిజియోథెరపీ పరికరాలు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్టి సభ్యులు కిరణ్ కుమార్, హేమంత్ కుమార్ లు పాల్గొన్నారు.

విఆర్ కాలేజీ అస్తుల ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో గత 100 సంవత్స రాలు చరిత్ర కలిగిన విఆర్ విద్యా సంస్థని ఆస్తి పై కొంత మంది కబ్జాదారుల కన్ను పడిందని వారిపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌సెల్‌లో జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. విఆర్ కాలేజ్ లో జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని వి ఆర్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. వి ఆర్ కాలేజ్ కి చెందిన సైకిల్ స్టాండ్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ వ్యాపారం చేస్తున్నారని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే తక్షణం సంబంధిత అధికారులకు అను ఆదేశిస్తూ సోమవారం సాయంత్రం లోగా ఆక్రమణ దారులను అక్కడి నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో విఆర్ కాలేజీ పరిరక్షణ కమిటీ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, ఏపీ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిఖరం నరహరి, జర్నలిస్ట్ దయాశంకర్ పాల్గొన్నారు. ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ విద్యార్థులు కూడా జాయింట్ కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పంచేటి, శ్రీనివాసులు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థలను మూసివేస్తున్నట్టు ప్రకటించింది నెల్లూరు నగర నడిబొడ్డులో ఉన్న ఒకే ఒక్క ఎయిడెడ్ కళాశాలను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక రకాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి ప్రత్యేక అధికారిగా జెసి జాయింట్ కలెక్టర్‌ని అప్పట్లో నియమించారు. కానీ ఈరోజు విఆర్ ఆస్తిని కబ్జాదారులు వి ఆర్, కాలేజీ గోడను పగలగొట్టి మరీ లోపలికి వచ్చి రేకుల షెడ్లు , సైకిల్ స్టాండ్లను నిర్మించారు. ఇంత జరుగుతున్న జెసి మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టు నిర్వహించడానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆక్రమించిన కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎం, హర్ష నరేంద్ర కిరణ్, సుధీర్ ప్రియా పాల్గొన్నారు.

గ్రావెల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి

-కలెక్టరేట్ ఎదుట టిడిపి ధర్నా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: అక్రమ గ్రావెల్ ను తరలిస్తున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని, కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జి పొలంరెడ్డి దినేష్ రెడ్డి కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు స్పందన కార్యక్రమంలో సోమవారం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ కొడవలూరు మండలం యల్లాయపాలెం పంచాయతీ రామాపురం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ ను పలువురు అధికార నేతలు తరలిస్తున్నారని ఆరోపించారు. సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో గ్రావెల్ మైనింగ్ ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సుమారు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. దాంతో ఆ ప్రాంతంలో సుమారు 50 అడుగుల గోతులు ఏర్పడ్డాయని తెలిపారు. రానున్న వర్షాకాలం ఈగోతుల కారణంగా చుట్టుపక్కల ప్రజలకు ప్రమాదం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే సమస్య పై మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం శూన్యం గానే ఉందన్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు మాత్రం చేపట్టడం లేదని అన్నారు. సమస్య పై అధికారులు విచారణ జరిపి గ్రావెల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రావెల్ మాఫియాను అరికట్టి ప్రభుత్వ సహజ సంపదను కాపాడాలని కోరారు. ఈ ధర్నాలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు

రైతుల గోడు పట్టించుకునేదెవరు..ఇరిగేషన్ కాలువలను కాపాడేదెవరు?

అల్లీపురం అక్రమ లేఅవుట్ అక్రమాలపై జేసీకి ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఐదు కాలువలకు సంబంధించిన గట్లు, ఇరిగేషన్ పొరంబోకు స్థలాలను ఆక్రమించి వేసిన లేఅవుట్‌లో యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు, నిర్మాణాలు 6.30 ఎకరాలకు పైగా ఇరిగేషన్ భూములు కబ్జాకు గురయ్యాయని ఉన్నతాధికారులు తేల్చినా సెంటు కూడా స్వాధీనం చేసుకుని జలవనరులు, రెవెన్యూ శాఖల అధికారులు ఆక్రమణలతో పాటు, ఇరుకు రోడ్లు, ఓపెన్ స్పేస్ అడుగు కూడా వదలని ఈ లేఅవుట్లో రూ70-80 కోట్ల కుంభకోణం చోటుచేసుకుందని, దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించాలని రైతు సంఘాల నాయకులు జేసీ కుర్మానాథ్‌కుసోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు రూరల్, టీపీ గూడూరు, ఇందుకూరుపేట మండలాల్లోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే లేబూరు, కోడూరు కాలువల గట్లు, కాలువ పొరంబోకు భూములను లేఅవుట్లు వేసుకున్నారని, రియల్టర్లు బురద కాలువను సిమెంట్ రోడ్డుగా మార్చేశారన్నారు. పెద్దకాలువను పిల్లకాలువ చేశారు. కొత్త కాలువను ఏకంగా మాయం చేసేశారు. గతంలో కలెక్టర్ ఆదేశాలిచ్చి 8 నెలలు గడుస్తున్నా వాటిని అమలు చేయకుండా రియల్టర్లతో చేతులు కలిపిన రెవెన్యూ, ఇరిగేషన్, నుడా, కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు ప్లాటుకు రూ.లక్ష తీసుకుని రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రేషన్ చేస్తోందన్నారు. వెంటనే భవన నిర్మాణాలకు ప్లాన్ అప్రూవ్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా ఉన్నతా ధికారులు వెంటనే స్పందించి సాగునీటి వనరులను పరి రక్షించేలా చర్యలు తీసు కో వాలని కోరారు. ఇప్పటికే కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయిం చారని, అధికారులు స్పందించకపోతే మరి కొందరు లోకాయక్తలో కేసు వేయబోతున్నారన్నారు. రైతు సంఘాల తరఫున ఉద్యమం చేపట్టబోతున్నామని స్పష్టం చేసిన తెలుగు రైతు తిరుపతి, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గాల అధ్యక్షులు రాపూరు రాధాకృష్ణ మ నాయు డు, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి అల్లీపురం అక్రమ లేఅవుట్ పై కలెక్టరేట్ లో జరిగిన స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు రైతు నాయకులు సారంగం గున్నయ్య, మస్తాన్ నాయుడు, కోదండ రామానాయుడు, పెంచల భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి వీరబోయిన గంగాధర్ యాదవ్, ముత్యాలశ్రీనివాసులు, మేకలఅనిల్ కుమార్, మునిస్వామి, సతీష్, ఆవుల మునిరత్నం చింతా సీతారామయ్య, ఊటుకూరు అవినాష్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎంపిడివో

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండలంలోని అనుమసముద్రం పంచాయతీ పరిధిలో నడుస్తున్న ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను ఎంపీడీవో ఎం భాస్కర్ ఆకస్మిక తనిఖీ ఈ సందర్భంగా పిల్లలకు ఇచ్చే గుడ్లు, చిక్కి నాణ్యత తో పాటు రికార్డ్స్ అన్నీ కూడా ఎంపీడీవో తనిఖీ చేశారు. అనుమసముద్రం మెయిన్ స్కూల్ తో పాటు అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల హాజరు, వారి కి అందుతున్న పోషకాహారం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోర్టు వల్లే గ్రామంలో ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర -ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్ట్ ఉండడం వల్ల అనుబంధ పరిశ్రమలు రావడం వల్ల గ్రామంలో ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం చే అవార్డు పొందిన మల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయకుమార్ రెడ్డి తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని మల్లూరు పంచాయతీ రాష్ట్రంలో గ్రామంలో అధిక శాతం ఉంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్న విభాగంలో రాష్ట్ర అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే. సోమవారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి సమక్షంలో మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డా యని, ప్రైవేటు కంపెనీలలో కూడా స్థానికులకు 75 శాతం ఉద్యో గ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల యాజమాన్యాలకు చెప్పడంతో ఇదంతా సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

సర్పంచ్ వ్యవస్థ ఉన్నట్టా? లేనట్టా?

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్రంలో సర్పంచ్ వ్యవస్థ ఉన్నట్టా? లేనట్టా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలోమాట్లాడుతూ అంతర్జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకునే అర్హత రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచుల విధులు నిధులను కాజేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్పంచ్లను ఉత్సవిగ్ర హా లుగా మార్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 11, 15 ఆర్థిక సంఘం నిధులను నవరత్నాల పథకాలకు మార్చి గ్రామ పంచాయతీ ఆర్థిక పరిస్థితి నడ్డి విరారని అన్నా రు. సర్పంచులుగా గెలిచి గ్రామాలకు ఏ సేవ చేయలేక పోతున్నామని పశ్చాత్తాప పడుతు న్నార న్నారు. గ్రామాల్లో కనీసం తీర్చలేకపోతున్నారన్నారు. గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు వెంట నే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నారాయణ వైద్యశాల ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి ఆధ్వర్యంలో నారాయణ వైద్యశాల వారి ఉచిత వైద్య శిబిరం సోమవారం రాపూరు లోని సివి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారని రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దండొలు వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి మాజీ శాసన సభ్యులు, ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు నారాయణ వైద్యశాల వారి ఉచిత వైద్య శిబిరం రాపూరు లోని సివి కే జూనియర్ కళాశాలలో ఏ ర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రాపూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని వైద్య సహాయం పొందారని, ఇంకా మెరుగైన వైద్యం కావలసిన వారికి మంగళవారం ఉదయం నారాయణ హాస్పిటల్ వారు ఉచిత బస్సు సదుపాయం కల్పించిందని, నెల్లూరుకి తీసుకెళ్లి ఉచితంగా వైద్యాన్ని అందిస్తారని ఈ సందర్భంగా నారాయణ వైద్యశాల వారికి, మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధికారి ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాపూరు మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచలయ్య, రాపూరు పట్టణ ప్రధాన కార్యదర్శి సంకల పాపయ్య, టిడిపి నాయకులు పోలవరం రెడ్డి పరంధామరెడ్డి, తెగచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు ఈగ సాంబశివా రెడ్డి, మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు చింత కుంట రాజా, సంక్రాంతి పల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులు సర్వేపల్లి కోటయ్య, వలస గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ్లపుడి రాఘవరెడ్డి, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, ఐటీడిపి కోఆర్డినేటర్ సింహాద్రి, రావిగుంటపల్లి బూత్ కన్వీనర్ చంద్ర ,బోజన పల్లి గ్రామపార్టీ అధ్యక్షులు కొమ్మల కోటి,70 బూతు కన్వీనర్ కిరణ్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జువ్వలదిన్నెకు జిల్లా స్థాయి స్వచ్ఛ పంచాయితీ అవార్డు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని తీరప్రాంత గ్రామమైన జువ్వల దిన్నెకు జిల్లా స్థాయి స్వచ్ఛ పంచాయితీ అవార్డు లభిం చింది. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సప్ ఆనం అరుణమ్మ జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, బోగోలు మండల జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన చేతుల మీదుగా ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ కె అబ్దుల్ జహీర్ అవార్డును అందుకున్నారు. బోగోలు మండల స్థాయిలో 9 కేటగిరీలలో ఒక్కొక్క కేటగిరీకి మూడు పంచాయతీల చొప్పున 27 మందికి అవార్డులు లభించాయి. అవార్డులు పొందిన సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ సిబ్బందిని మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. గోవిందరావు, మండల విస్తరణాధికారి శ్రీదేవి కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు ఎండిఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వజ్రమ్మ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా గ్రామాలను అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు ప్రజా ప్రతినిధులు ఎండిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు కృషి చేయాలన్నారు. 1994 ఏప్రిల్ 24వ తేదీన ఈ చట్టం తీసుకొచ్చారని తెలిపారు. ఎండాకాలం అయినా ప్రజా ప్రతినిధి అధికారులు మంచినీటి ఎద్దడి లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఎండిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టప్రకారం స్థానిక సంస్థలు బలోపేతమే కృషిగా పని చేస్తూ ముందుకు ప్రజల అవసరాల అనుభంగా పనిచేస్తూ వారి మన్ననలు పొందే విధంగా ఉండాలని ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా తమ హక్కులను పొందడమే ఈ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపు కుంటున్నామన్నారు. బాపూజీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న స్వరాజ్యాన్ని ఏర్పరచుకునేందుకు ఈ కార్యక్రమం జరుపు కుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంత రం ఈఓఆర్డి రమణయ్య పంచా యతీరాజ్ దినోత్సవం ప్రాధాన్య తను క్షుణ్ణంగా వివరించారు. అంతకు ముందు బాపూజీ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాగూర్ భాషా, గ్రామాల సర్పంచులు, ఏడుకొండలు, శశి కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు దువ్వూరు రాజేశ్వరి, వెంకటసుబ్బ యాదవ్, ఏవో జహీర్ బాషా, రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు, వెంకట రమణయ్య, కృష్ణవేణి, మంజుల, విమల, అనిత,సోని, అంగన్వాడి సూపర్వైజర్లు రమణమ్మ, ఆదినారాయణమ్మ, ఎండిఓ కార్యాలయ సూపరింటెంట్ రవికుమార్, హరి రెడ్డి దువ్వూరు సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంని కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరంలోని మాజీ ఉపాధ్యా య ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్ర మణ్యం ని ఆయన నివాసంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యా య ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయుల సమస్యల పై ఆయనతో పలు విషయా లను చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు. ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కారంలో భవిష్యత్లో మీ సలహాలు, సూచనలు తీసుకుంటామని వారికి తెలియజేశారు.

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు డీహెచ్‌ఎఫ్ఎల్)
Piramal
CIN:L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదుట, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400 070 టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం-4, స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి పూర్వపు దివాన్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసిన (డీహెచ్‌ఎఫ్ఎల్)గా పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా [illegible] ద్వారా డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. [illegible] సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (4) కింద [illegible] పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] సాధారణ ప్రజలకు హెచ్చరించడమైనది.

ప. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	హామీ పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం	స్వాధీనత తేదీ
1.	APP ID & UNI CODE:-01460090&0880001325 శాఖ పేరు:-నెల్లూరు ప్రభువాస్ గాలి ఫ్లాట్ నెం 201, 2వ అంతస్తు, వైష్ణవి హోమ్స్ [illegible], 25-3-223, పి నం. 3, ఎస్.నం.1958 వెంగళ రావు నగర్, పొదలకూరు ఆర్డీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు ఆంధ్రప్రదేశ్ :- 524004. ప్రభువాస్ గాలి ఫ్లాట్ నెం 201, 2వ అంతస్తు, వైష్ణవి [illegible] పొదలకూరు రోడ్ రామచంద్ర మిషన్ దగ్గర, నెల్లూరు [illegible] ప్రదేశ్ :- 524004. ప్రభువాస్ గాలి డోర్ నెం 16/9/27 రామలింగపురం [illegible] మేరీమాత విగ్రహం సమీపంలో, నెల్లూరు నెల్లూరు ఆంధ్రప్రదేశ్ :- 524002 చంద్రకళ గాలి ఫ్లాట్ నెం 201, 2వ అంతస్తు, వైష్ణవి [illegible] నగర్, పొదలకూర్ రోడ్, రామచంద్ర మిషన్ దగ్గర, నెల్లూరు [illegible] ప్రదేశ్ :- 524004.	ఫ్లాట్ నెం 201, 2వ అంతస్తు, వైష్ణవి హోమ్స్ [illegible] 25-3-223, పి నం. 3, ఎస్.నం.1958 వెంగళ రావు నగర్, పొదలకూరు ఆర్డీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు ఆంధ్రప్రదేశ్ :- 524004.	జూన్ 14, 2021 రూ. 2505815/-	19-04-2023

ప్రదేశం: నెల్లూరు
తేదీ : 24/04/2023

(అధీకృత అధికారి)
పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
పూర్వపు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది